


25 నుంచి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ : జెసి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం రూరల్



పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో పాత రేషన్ కార్డుల స్థానంలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను ఈ నెల 25 నుంచి పంపిణీ చేస్తామని జాయింట్ కలెక్టర్ చిన్నరాముడు తెలిపారు. ఈ నెల 31 వరకు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా ఈ నూతన కార్డులను ఇంటివద్దనే పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. తదుపరి సెప్టెంబర్ 1 నుంచి ఆయా రేషన్ షాపుల వద్ద కూడా స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తామన్నారు. ఈ స్మార్ట్ రేషన్ కార్డులను పూర్తిగా ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. ఎవరూ ఎటువంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదన్నారు. క్యూఆర్ కోడ్ తో కూడి ఈ రేషన్ కార్డు ఉంటుందన్నారు.

నిరాశ పరిచిన సిఎం పర్యటన

సమస్యలను విస్మరించిన చంద్రబాబు
ఏలేరు ఆధునికీకరణ ఊసెత్తని వైనం

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి, సామర్లకోట

పెద్దాపురంలో శనివారం నిర్వహించిన సిఎం పర్యటన జిల్లా ప్రజలను నిరుత్సాహ పరిచింది. ఈ పర్యటనలో ప్రజా సమస్యల ప్రస్తావన ఎక్కడా రాలేదు. కనీసం జిల్లా ప్రధాన సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపైనా ఆయన పెదవి విప్పలేదు. ఏలేరు ఆధునికీకరణ, సుద్దగడ్డ కాలువ పనులు, అతివృష్టి, అనావృష్టికి అన్నదాతలకు కలిగిన నష్టపరిహారం వంటి ప్రస్తావనలు ఎక్కడా లేవు. కాకినాడ స్మార్ట్ సిటీ ముంపు సమస్య పరిష్కారానికి చర్యలు, సెజ్‌లో పరిశ్రమల ఏర్పాటు వంటి దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఆశించిన జిల్లా వాసులకు అసంతృప్తి మిగిలింది. ముఖ్యమంత్రిగా పదవి చేపట్టి ఏడాదిన్నర తర్వాత రెండోసారి చంద్రబాబు జిల్లాలో అధికారికంగా పర్యటించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర, ప్రజా వేదిక కార్యక్రమాల్లో ఆయన ప్రసంగించారు. అనంతరం జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు. పి4లో భాగంగా ఎంపిక చేసిన బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు అప్పగించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సుమారు గంట ప్రసంగంలో ముఖ్యమంత్రి పూర్తిగా సూపర్ సిక్స్, పి4, రూ.330 కోట్లతో వేస్ట్ ఎనర్జీ విధానం వంటి అంశాలకే ప్రాధాన్యతనిచ్చారు.

ఏలేరు ఆధునికీకరణ మాట మరిచారు

ఏలేరు ఆధునికీకరణ లేకపోవడంతో ఈ జిల్లాలో 5 మండలాలకు చెందిన సుమారు 50 వేల మంది రైతాంగం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వరదల కారణంగా కాలువలు గండ్లు పడి పంటలను ముంచెత్తుతున్నాయి. అధ్వాన్నంగా ఉన్న కాలువలను తాత్కాలిక పద్ధతిలో ఖోజర్ పనులు చేసినప్పటికీ అన్నదాతలకు అక్కరకు రాకుండా పోతున్నాయి. ఈ నేపథ్యంలో ఏలేరు ఆధునికీకరణ నిధులను కేటాయించాల్సి ఉంది. గతేడాది సెప్టెంబర్‌లో చంద్రబాబు మొదటిసారి ఈ జిల్లాకు వచ్చారు. స్వయంగా ఏలేరు రైతుల కష్టాలను వరద ప్రభావిత ప్రాంతాల్లో తిరిగి చూశారు. ఆ సందర్భంలో రైతాంగాన్ని ఆదుకుంటామంటూ హామీలు ఇచ్చారు. కానీ అధికారం చేపట్టి ఏడాదిన్నర కావొస్తున్నా ఈ ప్రాజెక్టు ఆధునీకరణ ఊసెత్తలేదు, పెద్దాపురం సభలోనైనా ఆధునీకరణ కోసం మాట్లాడతారని రైతులంతా ఎదురు చూశారు. కానీ చంద్రబాబు ప్రసంగం నిరాశ పరచడంతో వారు పెదవి విరిచారు. సుద్ధగడ్డ కాలువ విషయంలోనూ ఇలాగే వ్యవహరించారు. సంపద సృష్టి కోసం మాట్లాడారు కాని సెస్‌లో పరిశ్రమల స్థాపనపై పెదవి విప్పలేదు.



ర్యాలీలో పాల్గొన్న సిఎం చంద్రబాబు తదితరులు


వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టును పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

పెద్దాపురానికి పాత హామీలే...

2014 నుంచి 19 వరకు పాలించిన టిడిపి హయాంలో పెద్దాపురం ఎంఎల్‌ఎ చినరాజప్ప హోమ్ మంత్రిగా ఉన్నారు. అప్పట్లో ఆయన పెద్దాపురం సిహెచ్‌సిగా సేవలందిస్తున్న ఆసుపత్రిని 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. తాజాగా మరోసారి 100 పడకల ఆసుపత్రి ప్రతిపాదనను ఎంఎల్‌ఎ రాజప్ప చంద్రబాబు ముందు ఉంచారు. దీంతో ఆయన ప్రైవేటు భాగస్వామ్యంతో ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని సభలో మరోసారి హామీ ఇచ్చారు. పెద్దాపురం, సామర్లకోట పట్టణాలకు రూ.75 కోట్లతో ప్రజలకు ఇంటింటా కుళాయిల ఏర్పాటు ద్వారా రక్షిత త్రాగునీరు అందించేందుకు కృషి చేస్తామని చంద్రబాబు తెలిపారు. సామర్లకోటలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని తెలిపారు.

పారిశుధ్య కార్మికులకు కొత్త పథకం

మున్సిపల్ కార్మికులు, వారి కుటుంబాలకు సంక్షేమం, భద్రత అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. పెద్దాపురం సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు పారిశుధ్య కార్మికుల సంక్షేమం కోసం ప్రమాద, ఆరోగ్య బీమా స్కీమును ప్రారంభించారు. పట్టణాభివృద్ధి శాఖ, యాక్సిస్ బ్యాంక్ సంయుక్తంగా ఈ స్కీమును అమలు చేసేలా ఒప్పందం కుదిరింది. ఈ మేరకు ఇప్పటికే మున్సిపల్ కార్మికుల శాలరీ ప్యాకేజ్ ఖాతాలు ప్రారంభించారు. ఈ కొత్త ఆర్థిక సదుపాయం ద్వారా మున్సిపల్ కార్మికులకు గణనీయమైన భరోసా లభించనుంది. ప్రస్తుతం రాష్ట్రంలోని 123 అర్బన్ లోకల్ బాడీస్‌లో మొత్తం 55,686 మంది కార్మికులు సేవలందిస్తున్నారు. ఇప్పుడు ఈ స్కీమ్ ద్వారా వీరందరికీ ఈ బీమా సదుపాయం లభించనుంది. వీరిలో 39,170 మంది పబ్లిక్ హెల్త్ విభాగంలో ఉండగా, 16,516 మంది ఇతర విభాగాల్లో పని చేస్తున్నారు. వీరిలో శాశ్వత, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానంలో పని చేస్తున్న వారందరికీ ఈ పథకం వర్తించనుంది. ఇప్పుడు యాక్సిస్ బ్యాంక్‌తో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం ద్వారా ఈ ప్రయోజనాలు మరింత విస్తరించాయి. శాశ్వత ఉద్యోగులకు ఒక రూ.1 కోటి వరకు ప్రమాద బీమా, రూ.పది లక్షల లైఫ్ కవర్ లభించనుంది. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రూ.20 లక్షల ప్రమాద బీమా, రూ.2 లక్షల లైఫ్ కవర్ సదుపాయం ఉంటుంది. కుటుంబ సభ్యులతో కలిపి మొత్తంగా రూ. 33 లక్షల వరకు ఆరోగ్య బీమా వర్తిస్తుంది. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు వైవివి.సత్యనారాయణ, ఎం.దుర్గలను సిఎం సత్కరించారు.

సిఎం చంద్రబాబుకు ఘన స్వాగతం

ముఖ్యమంత్రి చంద్రబాబుకు హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం లభించింది. పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, పి.నారాయణ, కార్మిక శాఖ మంత్రి వి.సుభాష్, ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప, ఎంపీలు సానా సతీష్‌బాబు, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, జిల్లా ప్రత్యేకాధికారి జి.వీరపాండ్యన్, కలెక్టర్ షన్‌మోహన్ సగిలి, ఎస్‌పి జి.బిందుమాధవ్, ఎంఎల్‌ఎలు యనమల దివ్య, డి.సుబ్బరాజు, జ్యోతుల నెహ్రూ, వనమాడి వెంకటేశ్వరరావు, వి.సత్యప్రభ, పంతం నానాజీ, ఎన్.రామకృష్ణారెడ్డి, ఎంఎల్‌సి పి.రాజశేఖర్, కర్రి పద్మశ్రీ ఉన్నారు.


సదస్సుకు హాజరైన నగర ప్రజలు

అధ్యక్ష తరహా పాలనకు బిజెపి కుట్ర

ప్రశ్నార్థకంగా ఎలక్షన్ కమిషన్ స్వతంత్రత
సెమినార్‌లో అర్థశాస్త్ర నిపుణులు రాంభూపాల్

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం ప్రతినిధి

దేశంలో అధ్యక్ష తరహా పాలనను తీసుకొచ్చే కుట్రలో భాగంగానే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ బద్ధంగా ఏర్పాటైన స్వతంత్ర వ్యవస్థలను ఒక్కొక్కటిగా నిర్వీర్యం చేస్తుందని అర్థశాస్త్ర నిపుణులు వి.రాంభూపాల్ అన్నారు. తూర్పు గోదారి జిల్లా రాజమహేంద్రవరంలో 'రాజమహేంద్రి ఆలోచన వేదిక' ఆధ్వర్యంలో 'భారత ప్రజాస్వామ్యం - ఎన్నికల కమిషన్ స్వతంత్రత' అనే అంశంపై సంహిత డిగ్రీ కళాశాల ఆవరణలో శనివారం సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఉపాధ్యాయులు భీమయ్య అధ్యక్షత వహించారు. ముఖ్యవక్తగా రాంభూపాల్ హాజరై మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో లోపాలున్నప్పటికీ దీనిని సరిచేసుకుని పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడం పౌరుల కర్తవ్యం కావాలన్నారు. పార్టీల వారీగా దామాషా ఓటింగ్ విధానం అమలైతే ఎన్నికల నేపథ్యంలో జరుగుతున్న అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేయొచ్చని తెలిపారు. రాష్ట్రంలో కొద్ది మంది ఎంఎల్‌ఎల అవినీతి అక్రమాలను ఈ సందర్భంగా ప్రస్తావించారు.

దేశవ్యాప్తంగా ఎలక్షన్ కమిషన్ తీరుపై చర్చ నడుస్తుందన్నారు. బీహార్, మహదేవపురంలో ఓటర్ల మార్పులు చేర్పులు ఆ వ్యవస్థ విశ్వసనీయతను ప్రశ్నిస్తున్నాయన్నారు. గత 11 ఏళ్లలో 12 రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో బిజెపి ఓడిపోయిన ప్పటికీ ప్రభుత్వాలను కూల్చి అధికారం చేపట్టిందని తెలిపారు. అయినా ఇసి జోక్యం చేసుకున్న దాఖలాలు లేవన్నారు. బీహార్ ఓటర్ల జాబితా నుంచి సుమారు 65 లక్షల మంది ఓటర్ల తొలగింపు, మహదేవపురంలో లక్షకు పైగా అక్రమంగా ఓట్లు చేర్పు వంటి పరిణామాలు బిజెపి రాజకీయ లక్ష్యం నెరవేర్చడానికి ఇసి దోహద పడిందనే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయన్నారు. మరోవైపు బిజెపి ప్రధాన అజెండాలో భాగమైన ఎన్ఆర్‌సి, సిఎఎలను ఎస్ఐఆర్ పేరుతో దొడ్డిదారిన అమలు చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాన్ని తెలిపారు. దేశంలో అత్యధిక మంది జనాభాను ప్రవాసీలుగా చూపి మతతత్వ అజెండా అమలు చేసేందుకు యత్నిస్తున్నారన్నారు. రాజకీయ వ్యవస్థను ప్రణాళిక బద్దంగా నిర్వీర్యం చేయడానికి బిజెపి ప్రభుత్వం నయా ఫాసిస్టు విధానాన్ని అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం ఆలోచన వేదిక కన్వీనర్ పిఎస్ఎన్.రాజు, నగర ప్రజలు, పలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న రాంభూపాల్

25న 'చలో కలెక్టరేట్'

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

తొలగించిన పింఛన్లు కొనసాగించాలని అఖిలభారత దివ్యాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు పలివెల రాజు డిమాండ్ చేశారు. వికలాంగుల సంఘాల నాయకుల సమావేశం శనివారం ధవళేశ్వరంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ కార్యదర్శి ముత్యాల పోసికుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖండవిల్లి భరత్‌కుమార్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ పుట్టుకతో వైకల్యంతో బాధపడుతున్న వారికీ వైకల్య శాతం తగ్గించడం దారుణం అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి దివ్యాంగులపై నిరంకుశంగా వ్యవహరిస్తుందన్నారు. యథాతథంగా వికలాంగుల పింఛన్లను కొనసాగించాలన్నారు. దీని కోసం 25న చలోకలెక్టరేట్‌ను నిర్వహిస్తున్నామని దీన్ని విజయవంతం చేయాలని వికలాంగులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎం.తిరుపతిరావు, ఎస్.విజయదుర్గరెడ్డి , కెవిఆర్.సాగర్, ఆలిండియా డిజేబుల్ రైట్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు కె.రజనీకుమార్ తదితరులు పాల్గొన్నారు.




యూరియాను అధిక ధరకు విక్రయిస్తే చర్యలు

సమీక్షా సమావేశంలో కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పి.ప్రశాంతి స్పష్టం చేశారు. శనివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మండలాల వారీగా యూరియా వినియోగం, లభ్యత, సరఫరా స్థితిపై వ్యవసాయ అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు.

గత ఖరీఫ్ సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా 21 వేల మెట్రిక్ టన్నుల యూరియాను వినియోగించగా, ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు ఇప్పటికే 26,464 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందంటూ ఇండెంట్ వచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం లెక్కల ప్రకారం ఈ సీజన్‌లో 1,500 ఎకరాల్లో మాత్రమే వరి సాగు పెరిగిందన్నారు. సుమారు 5వేల మెట్రిక్ టన్నుల అదనపు యూరియా ఎందుకు అవసరమైందని అధికారులను ప్రశ్నించారు. ఇప్పటివరకు 18,588 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు పంపిణీ చేశామన్నారు. ఇంకా 2,405 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. గతేడాది వినియోగించిన మొత్తంలో దాదాపు 80 శాతం యూరియాను ఇప్పటికే సరఫరా చేశామనానరు. ఇంకా రెండు నెలల పంట కాలం ఉన్నందున అవసరానికి అనుగుణంగా సరఫరా కొనసాగిస్తామని తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

అవసరానికి మించి యూరియా వాడకం వల్ల భూసారం దెబ్బతింటుందన్నారు. యూరియా కోసం ఇతర ఎరువులు లేదా పురుగు మందులు కొనుగోలు చేయాలంటూ బలవంతం చేసి అమ్మే దుకాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సహకార సొసైటీల నుంచి వచ్చే యూరియా ఇండెంట్లను క్షేత్రస్థాయిలో సరిపోల్చి ధ్రువీకరించాలన్నారు.

వ్యవసాయ, ఉద్యానవన శాఖాధికారులు వరి సాగు మరియు ఉద్యాన పంటలకు అవసరమయ్యే యూరియా పరిమాణాలను వేర్వేరుగా నిర్ధారించి, వాటికి అనుగుణంగా ప్రత్యేక ఇండెంట్లు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. కొంతమంది రైతులు అధిక పరిమాణంలో యూరియాను నిల్వ చేసుకోకుండా, ముందస్తు నియంత్రణ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రైతు వద్ద ఆయన సాగుచేసే విస్తీర్ణానికి తగినంత స్టాక్ మాత్రమే ఉండేలా చూడాలని ఆదేశించారు. ఎవరైనా అధికంగా నిల్వ చేసిన పక్షంలో, పోలీసు, రెవెన్యూ అధికారులతో కలిసి సంబంధిత యూరియాను సీజ్ చేసి, అవసరమైన రైతులకు తిరిగి సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గతంలో పోలిస్తే ఈ ఏడాది కొన్ని మండలాలకు ఇప్పటికే ఎక్కువ మొత్తంలో యూరియా చేరిందన్నారు. ఈ నెల 25న జిల్లాకు మరో 2వేల మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందన్నారు. వాస్తవ పరిస్థితుల్లో అవసరమైన మండలాలకు ప్రాధాన్యతతో కూడిన సరఫరా విధానం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు, ఎపి ఎంఐపి పీడీ ఎ.దుర్గేష్, జిల్లా మత్స్య శాఖ అధికారి టి.నిర్మలాకుమారి, ఉద్యానవన శాఖ అధికారి ఎన్.మల్లికార్జునరావు, మండల వ్యవసాయ, ఉద్యానవన శాఖాధికారులు పాల్గొన్నారు.

కడియం నర్సరీలు అద్భుతం

హైకోర్టు న్యాయమూర్తి కిరణ్మయి

ప్రజాశక్తి-కడియం

వృత్తి రీత్యా తాను అనేక ప్రదేశాల్లో పర్యటించానని, కడియం నర్సరీల్లో కనిపించే అందమైన పచ్చని వాతావరణాన్ని ఎక్కడా చూడలేదని హైకోర్టు జడ్జి కిరణ్మయి అన్నారు. శనివారం కడియపులంక శ్రీ శివాంజనేయ నర్సరీని ఆమె సందర్శించారు. నర్సరీ అధినేత, అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మల్లు పోలరాజు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. నర్సరీలోని వివిధ రకాల మొక్కలు పెంచే విధానం, వాటి ప్రత్యేకతలను వివరించారు. ఈ సందర్భంగా కొన్ని రకాల మొక్కలను ఆమె కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కడియం నర్సరీల గురించి అనేకసార్లు విన్నానని తెలిపారు. అన్ని రకాల మొక్కలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయన్నారు. నీటిలో, గాలిలో, భూమిమీద ఎక్కడైనా పెరిగే మొక్కలన్నీ ఒకేచోట పెంచడం అద్భుతంగా ఉందన్నారు. మట్టి లేకుండా గాలిలో తేమను మాత్రమే స్వీకరించి, అద్భుతమైన పూలను వికసిస్తున్న మొక్కలు తనను బాగా ఆకర్షించాయని కితాభిచ్చారు. ఆమె వెంట మల్లు శివ, స్థానిక నర్సరీ రైతులు ఉన్నారు.


నర్సరీలో మొక్కలను పరిశీలిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి కిరణ్మయి

డిఎస్‌సిలో గాయత్రికి జిల్లా స్థాయి 3వ ర్యాంకు

ప్రజాశక్తి - సీతానగరం



ప్రభుత్వం ప్రకటించిన డిఎస్‌సి ఫలితాల్లో లంకూరు గ్రామానికి చెందిన తోలేటి గాయత్రికి ఎస్‌జిటి విభాగంలో జిల్లా స్థాయిలో మూడో ర్యాంకు లభించింది. ఆమె 2003లో 10వ తరగతి పూర్తయిన తర్వాత కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగాలేకపోవడంతో చదువు ఆగిపోయింది. అదే సమయంలో ఆమెకు వివాహం జరిగింది. 2012లో భర్తను కోల్పోయి తీవ్ర మానసిక వేదనకు గురయ్యారు. ఈ కష్ట సమయంలో తనలోని ప్రతిభను గుర్తించిన ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో గాయత్రి మళ్ళీ చదువుపై దృష్టి పెట్టారు. చిన్ననాటి నుంచి ఉపాధ్యాయురాలు కావాలనే తన కలను నెరవేర్చుకోవాలనే బలమైన సంకల్పంతో ముందుకు సాగారు. ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఓపెన్ ఇంటర్ పూర్తి చేశారు. ఆ తర్వాత డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీ.ఎల్.ఎడ్) కోర్సును విజయవంతంగా పూర్తి చేసి డిఎస్‌సికి సిద్ధమయ్యారు. ఎలాంటి కోచింగ్ లేకుండా స్వయంగా చదువుకుని ఈ ఘనత సాధించారు. డిఎస్‌సిలో 93.5 మార్కులు సాధించి సత్తా చాటారు. తన విజయానికి తాతయ్య చేకూరి అరవలరాజు, తల్లిదండ్రులు తోలేటి సూర్యనారాయణ, నాగమణి, తనను ప్రోత్సహించిన గురువులే కారణమన్నారు. భవిష్యత్ భారత పౌరులను తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

రోడ్డు పనులను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - సీతానగరం

రోడ్డు పనులను వేగవంతం చేయాలని రాజానగరం ఎంఎల్‌ఎ బత్తుల బలరామకృష్ణ అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలోని రోడ్డు పనుల పురోగతిపై శనివారం ఆర్ అండ్ బి అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. మూడు మండలాలకు చెందిన ఆర్ అండ్ బి అధికారులు, కాంట్రాక్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించి, గడువులోగా పూర్తి చేయాలన్నారు. నిర్మాణ సమయంలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్నారు. పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని పనులను నిర్వహించాలన్నారు.

రేషన్ డీలర్లకు అవగాహనా సదస్సు

ప్రజాశక్తి-గోకవరం

గోకవరం తహశీల్దార్ కార్యాలయంలో మండలంలోని రేషన్ డీలర్లకు మండల సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహశీల్దార్ శాంతిప్రియ ఆధ్వర్యంలో శనివారం అవగాహనా సదస్సును నిర్వహించారు. తహశీల్దార్ రామకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రేషన్ డీలర్లకు పలు సూచనలు చేశారు. స్మార్ట్ రేషన్ కార్డులపై అవగాహన కల్పించారు. ఒరిజినల్ కీ రిజిస్టర్ లో ఎవరు పేరైతే నమోదైందో ఆ రేషన్ షాప్ ద్వారానే క్యూఆర్ కోడ్ స్కానింగ్ చేయాలన్నారు. దీన్ని డీలర్లు తప్పకుండా పాటించాలన్నారు. 15 రోజుల్లో క్యూఆర్ కోడ్ స్కానింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. డీలర్ల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.


చంటిబాబును కలిసిన రజక నాయకులు

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని రజక నాయకులు శనివారం టిడిపి మండల కన్వీనర్ పిల్లా అర్జునసారథి(చంటిబాబు)ను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా కన్వీనర్ బాధ్యతల స్వీకరించిన నేపథ్యంలో వెదురుపాక గ్రామంలో చంటిబాబు స్వగృహం నందు ఆయన్ని కలిసి శాలువాతో సత్కరించారు. రజకుల అభివద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గంటి వెంకటేష్, మండల అధ్యక్షులు తాడి కృపారావు, ప్రధాన కార్యదర్శి భీమవరం వెంకన్న, గౌరవ అధ్యక్షులు కోనేటి నాగరాజు, గోకవరం టౌన్ ప్రెసిడెంట్ టేకు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.


చంటిబాబుతో రజక నాయకులు

కార్టూ'నిజం'



పలుచోట్ల 'స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర'

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

జిల్లాలో పలుచోట్ల స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ప్రతి నెలా మూడో శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నెల పరిశుభ్రత, వ్యాధుల నివారణ థీమ్‌తో పలు కార్యక్రమాలను నిర్వహించారు.

రాజమహేంద్రవరం నగరంలోని కంబాల చెరువు పార్కు వద్ద నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఎంఎల్‌సి సోము వీర్రాజుతో కలిసి కలెక్టర్ ప్రశాంతి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, స్థానికులతో స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.

తొలుత డ్రోన్ సాయంతో కంబాల చెరువులో దోమల మందును పిచికారీ చేశారు. అనంతరం గంబూషియా చేపలను విడిచిపెట్టారు. కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ సచ్ఛాంధ్రలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమన్నారు. ఎంఎల్‌సి సోము వీర్రాజు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలను సంరక్షించి జీవావరణాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ పివి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ, సెక్రటరీ జి.శైలజావల్లి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం రూరల్ బొమ్మూరులోని ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలను అనుసరించి సాసా కార్యక్రమం నిర్వహించామని లక్ష్మీ నారాయణ తెలిపారు. సిబ్బంది అందరూ పాల్గొని కార్యాలయాన్ని శుభ్రం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది కె.శాంతకుమారి, కృష్ణవేణి, కె.శేఖర్, జయరాజు, పద్మ, జానీ, దుర్గారావు పాల్గొన్నారు.

తాళ్లపూడి : పరిసరాలతో పాటు వ్యక్తిగత, గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే నే ప్రజలంతా ఆరోగ్యవంతంగా ఉంటారని ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. అన్నదేవరపేటలో నిర్వహించిన సర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పిహెచ్‌సి వద్ద శుభ్రతా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిడిఒ, తహశీల్దార్‌లు గైర్హాజరు నేపథ్యంలో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుధ్య కార్మికులకు రేడియం జాకెట్లు, గ్లౌజులు, సబ్బులు అందించారు. ఉత్తమ పురస్కారాలు అందుకున్న ఎస్ఐ టి.రామకృష్ణ, పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ స్వర్ణలతను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అన్నదేవరపేట సొసైటీ అధ్యక్షులు జివి.ప్రసాద్, పైడిమెట్ట ఎత్తిపోతల పథకం అధ్యక్షులు ముళ్లపూడి రామచంద్రం, యువగళం నాయకులు పాల్గొన్నారు.


గంభూషియా చేపలను విడుదలచేస్తున్న కలెక్టర్, ఎంఎల్‌సి

ఉండ్రాజవరం : పలు గ్రామాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. డ్రెయినేజీల్లో సిల్టు తొలగింపు, రోడ్ల పక్క ముళ్ళ పొదల తొలగింపు, కార్యాలయాల పరిసర ప్రాంతాల పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. గ్రామాల్లో ర్యాలీలు, ప్రతిజ్ఞలు నిర్వహించారు.

పెరవలి : కానూరు గ్రామ పంచాయతీలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో తహశీల్దార్ కె.నిరంజన్ పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటూ పరిసరాల శుభ్రతను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భావనమధుపూర్ణచంద్ మాట్లాడుతూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి టి.రాంబాబు, బి.రాజు, సిహెచ్‌ఒ జయమణి, సచివాలయ, మెడికల్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

పేకాడుతున్న ఏడుగురు అరెస్ట్

ప్రజాశక్తి - గోపాలపురం

పేకాట శిబిరంపై దాడి చేసి ఏడుగురు వ్యక్తులను అరెస్ట్ చేశామని ఎస్ఐ పి.మనోహర్ తెలిపారు. మండలంలోని వాదాలకుంట గ్రామంలో పేకాట ఆడుతుండగా శనివారం దాడులు చేశామన్నారు. ఏడుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ.50,170 నగదును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేశామన్నారు.

వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి- తాళ్లరేవు

మండలంలోని గాడిమొగ గ్రామానికి చెందిన సంగాడి హరికృష్ణ కనబడడం లేదని ఆయన సోదరుడు మధుబాబు కోరంగి పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు ఎస్ఐ పి.సత్యనారాయణ తెలిపారు. హరికృష్ణ ఐటిఐ చదివి ప్రస్తుతం ఇంటివద్ద ఉంటున్నాడు. సుమారు 1 సంవత్సరం నుంచి హరికృష్ణ మానసిక పరిస్థితి బాగోలేనందున కాకినాడలోని జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ నెల 11న ఇంటి నుంచి కాకినాడ వెళుతున్నా అని చెప్పి బయటికి వెళ్లాడని, తిరిగి రాలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. హరికృష్ణ ఆచూకీ తెలిసినవారు సిఐ 9440796521కు, ఎస్ఐ 9440796558 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.

రోడ్డు ప్రమాదంలో రామన్నపాలెం సర్పంచ్ మృతి

ప్రజాశక్తి -దేవరపల్లి



దేవరపల్లి మండలం రామన్నపాలెంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సర్పంచ్ కూచిపూడి బుల్లారావు(71) మృతి చెందారు. ఆయన బైకుపై వెళ్తుండగా టిప్పర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. బుల్లారావు 2021లో రామన్నపాలెం సర్పంచిగా ఎన్నికయ్యారు. గ్రామంలో పలు అభివృద్ధి పనులను చేపట్టి ప్రజాభిమానాన్ని చూరగొన్నారు. ఆయన మృతితో గ్రామంలో విషాదం అలముకుంది. పలువురు నాయకులు ఆయన మృతికి సంతాపం తెలిపారు.

ఇకపై స్మార్ట్ రేషన్ కార్డులు

ప్రజాశక్తి - చాగల్లు

స్మార్ట్ రేషన్ కార్డులను ఈ నెల 25 నుంచి పంపిణీ చేస్తున్నామని తహశీల్దార్ ఎం.మెరికమ్మ తెలిపారు. సచివాలయాల ఉద్యోగుల ద్వారా కార్డుదారుల కుటుంబాలకు రేషన్ దుకాణాల వద్ద ఉచితంగా అందిస్తారన్నారు. 65 ఏళ్ల పైబడిన వృద్ధులకు ఇంటింటికి రేషన్ పంపిణీతో పాటు స్మార్ట్ కార్డులనూ అందిస్తామన్నారు. మిగిలిన వారికి ఒకటో తేదీ నుంచి వారికి కేటాయించిన రేషన్ దుకాణంలో అందిస్తారన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి-గోపాలపురం

తెలంగాణకు చెందిన ఎఎస్ఐ కొమ్మరాజు చంద్రశేఖర్ జ్ఞాపకార్థం అదే బ్యాచ్‌కు చెందిన ఎఎస్ఐలు ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ పుస్తకాలు అందించారని గోపాలపురం ఎఎస్ఐ జోడాల వెంకటేశ్వరరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ 2009లో ఎఎస్ఐగా ఎంపికైన చంద్రశేఖర్ 2018లో అకాలా మృతి చెందారన్నారు. ఆయన జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ శ్రీనివాస్, విఆర్ఎ జానీ, టీచర్లు జ్యోత్స్న, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పలు చట్టాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి -దేవరపల్లి

బిహెచ్ఎస్ఆర్‌బిఎల్ఎం కాలేజీలో విద్యార్థులకు పలుచట్టాలు, సైబర్ నేరాల నుంచి రక్షణ తదితర అంశాలపై పోలీసులు అవగాహన కల్పించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిఐ నాగేశ్వరనాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సైబర్ క్రైమ్ నివారణ, పోక్సో చట్టపై అవగాహన, రోడ్డు ప్రమాదాల నివారణ, మూఢనమ్మకాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం

ప్రజాశక్తి - చాగల్లు

చవితి ఉత్సవాల నేపథ్యంలో ఉత్సవ కమిటీ సభ్యులతో తహశీల్దార్ మెరికమ్మ శనివారం సమావేశమయ్యారు. తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. చవితి మండపాలకు అనుమతులు తప్పనిసరి అన్నారు. సింగిల్ విండో విధానం ద్వారా ఈ అనుమతులు ఇస్తామన్నార. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి, సిఐ విజయబాబు, ఎస్ఐ కె.నరేంద్ర, విద్యుత్ శాఖ అధికారి ఎస్.త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రీడా పోటీలు

ప్రజాశక్తి - బిక్కవోలు

పందలపాక శ్రీ పడాల పెద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. శనివారం కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ చెస్ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. బాలురు, బాలికలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. సోమవారం బాలికలకు ఖోఖో ఫైనల్స్, బాలుర కబడ్డీ ఫైనల్స్, అథ్లెటిక్ ఫైనల్ పోటీలను నిర్వహిస్తామని పిఇటి ద్వారంపూడి యువరాజా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాసరెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ కోనాల సత్తిరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రామకృష్ణ సోదరులకు మంత్రి పరామర్శ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

టిడిపి మండల అధ్యక్షులు సింహాద్రి రామకృష్ణ సోదరులను పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ శనివారం పరామర్శించారు. ఇటీవల రామకృష్ణ సోదరుడు రామారావు గుండెపోటుతో మరణించిన విషయం విదితమే. ఈ సందర్భంగా మంత్రి వారిని పరామర్శించారు. రామకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, జనసేన మండల అధ్యక్షులు వీరమళ్ళ బాలాజీ, మండల ప్రత్యేక అధికారి ఎం.సందీప్, తహశీల్దార్ పిఎన్‌డి.ప్రసాద్, ఎంపిడిఒ వివివిఎస్.రామారావు, పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ బి.ఉమామహేశ్వరావు, ఎపిఎం బాల కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

వణికించిన వరద

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

గోదావరి వరద జిల్లా ప్రజలను వణికించింది. తగ్గుతూ పెరుగుతూ నానా తంటాలు పెట్టింది. మరోవైపు వాయుగుండం కారణంగా దంచికొట్టిన వర్షాలు ఉమ్మడి జిల్లాను ముద్దచేశాయి. గత నెల వరకూ అనావృష్టితో అల్లాడిన అన్నదాతలు ఈ నెల అతివృష్టితో అతలాకుతలమయ్యారు. ముసురుతో పంటలు ముంపునకు గురై ఇబ్బందులు పడ్డారు. అత్యధిక మండలాల్లో నాట్లు ముంపునకు గురయ్యాయి. రోజులతరబడి నీరు నిలిచిపోవటంతో రైతులకు నష్టాలు తప్పలేదు. మరోవైపు ఎరువుల కొరతతో అన్నదాతలు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. నేటికీ పలుప్రాంతాల్లో ఎరువుల కొరత ఇంకా కొనసాగుతూనే ఉంది. కొన్ని చోట్ల అధికారంలో ఉన్న సొసైటీ చైర్మన్లే నేరుగా వ్యవసాయాధికారులను కలిసి ఎరువు కొరత లేకుండా చూడాలంటూ వినతిపత్రాలను సైతం అందించారు. అయినప్పటికీ అధికారులు మాత్రం ఎరువుల కొరత లేదంటూ ప్రకటనలు గుప్పిస్తున్నారు. క్షేత్ర స్థాయిలో మాత్రం రైతులు ఎరువుల కోసం రైతు భరోసాకేంద్రాలు, సొసైటీలు, ప్రయివేటు దుకాణాల చుట్టూ పడిగాపులు కాస్తునే ఉన్నారు.

కనీస పరామర్శ కరువు

వర్షాలు, వరదల నేపథ్యంలో నిర్వాసితులకు కూటమి నాయకులు పరామర్శ కూడా కరువైంది. పునరవాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న వరద బాధితుల స్థితిగతుల గురించి తెలుసుకునే కనీస ప్రయత్నమూ వారు చేయకపోవడం సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. అధికారులు మాత్రం పునరావాస కేంద్రాలకు అడపా దడపా వెళ్లి వచ్చేశారు. రాజమహేంద్రవరంలో బ్రిడ్జి లంక వాసులు ఇంకా పునరావస కేంద్రలోనే తలదాచుకున్నారు. మరో రెండు మూడు రోజులు వారు ఇక్కడే ఉండే పరిస్థితి నెలకొంది.

ఉచితం... అనుచితం

పిల్లితో చెలగాటం ఎలుకకు ప్రాణ సంకటం అన్న చందంగా ఉచిత బస్సు ప్రయాణం మారింది. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన స్త్రీ శక్తి పథకంలో డొల్లతనం తొలి వారంలోనే బట్టబయలైంది. కొన్ని బస్సులకే ఈ పథకాన్ని వర్తింపజేయడంపై మహిళల్లో వ్యతిరేకతన కనిపిస్తుంది. మరోవైపు ఆటోడ్రైవర్ల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుంది. అత్యధిక మంది యువత రవాణారంగంపై ఆధార పడి ఉపాధిపొందుతున్నారు. ఆటో, ట్యాక్సీ డ్రైవర్లుగా జీవనం సాగిస్తున్నారు. గడిచిన వారం రోజులుగా ఆటో డ్రైవర్ల పరిస్థితి దయనీయంగా మారింది. రోజంతా కష్టం చేసినా ఆయిల్ ఖర్చులు పోనూ కూలి కూడా గిట్టుబాటు కావటం లేదని వాపోతున్నారు. పట్టణాల్లో పరిస్థితి కొంత



మెరుగుగా ఉన్నప్పటికీ పల్లెల్లో ఆటో డ్రైవర్లు ప్రత్యామ్నాయం వైపు చూడక తప్పేలా లేదు.

బార్‌లు బార్లా.

కూటమి ప్రభుత్వం మద్యాన్నే ప్రధాన వనరుగా మలుచుకుంటుంది. అందులో భాగంగా కొత్తగా బార్‌లకు అనుమతులిచ్చింది. అందే కాకుండా బార్‌ల పని గంటలను అర్ధరాత్రి 12 గంటల వరకూ పెంచింది. ప్రభుత్వ నిర్ణయంపై సర్వత్రా విమర్శలు విన్పిస్తున్నాయి. సంపద సృష్టిస్తామంటూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ఇదేనా? అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే పర్మిట్ రూమ్‌ల వల్ల మద్యం వ్యాపారం ఒక్కసారిగా పెరిగింది. తాజా నిర్ణయంతో ఇక మద్యం ఏరులై పారనుంది.

వికలాంగులకు పింఛన్ ఎగనామం

వికలాంగులకు ఆసరా కోసం అందించే పింఛన్లకు సైతం కూటమి ప్రభుత్వం ఎగనామం పెట్టడం సర్వత్రా విమర్శలు విన్పిస్తున్నాయి. అధికారంలోకొచ్చిన తొలి ఏడాదిలోనే పింఛన్లు పెంచామంటూ ప్రకటనలు గుప్పించిన ప్రభుత్వం ఆచరణలోపూర్తి భిన్నంగా వ్యవహరిస్తోంది. అధికారంలోకివచ్చి 14 నెలలు గడిచినా స్పౌజ్ పింఛన్లు మినహా ఇతర ఎలాంటి పింఛన్లు కొత్తగా మంజూరు చేయలేదు. పైగా అనర్హత పేరుతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 8 వేల మంది వికలాంగ పింఛన్లను తొలగించింది. దీంతో వికలాంగులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోంది. తాజా నిర్ణయంపై ప్రజా ప్రతినిధులు సైతం భాద్యతాయుతంగా స్పందించకపోవడం విమర్శలకు దారితీస్తుంది.

దస్తావేజులు పడిపోయినవి

అనపర్తి మండలం అనపర్తి కొత్తూరు గ్రామ కాపురస్తురాలైన సత్తి వెంకటలక్ష్మి, భర్త(లేటు) వెంకటరెడ్డి అనువార్కి అనపర్తి గ్రామంలో **సర్వేనెం.608-2 LPMNo.3083 విస్తీర్ణం 0.4820** సెంట్స్ వ్యవసాయ భూమి కలదు. ఆ భూమి దస్తావేజు అయిన **DC.No.4395/2019** తేది **24-12-2019** సత్తి వెంకటరెడ్డి తండ్రి రామకృష్ణారెడ్డి పేరున గల దస్తావేజు **దివి.14-08-2025వ** తేదిన జిరాక్సు తీసుకొని వెళ్ళుటకు వెళ్ళినప్పుడు దస్తావేజు పడిపోయినది. ఈ దస్తావేజు ఎవరికైన దొరికిన యడల ఈ క్రింది అడ్రస్సుకు తెలియచేయవలసిందిగా కోరుతున్నాము.

సత్తి వెంకటలక్ష్మి
భర్త లేటు వెంకట రెడ్డి
సెల్.9849536789

ఘనంగా ఆంధ్రకేసరి జయంతి

ప్రజాశక్తి - యంత్రాంగం

ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని జిల్లాలో పలుచోట్ల నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పెరవలి : మండలం ముక్కామల శాఖా గ్రంథాలయంలో టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి ఎం.వెంకటేశ్వర్లు ఆంధ్రకేసరి జీవితంలో పలు ఘట్టాలను వివరించారు.

ఉండ్రాజవరం : టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని శనివారం మండలంలోని పలు పంచాయతీ కార్యాలయాల్లో నిర్వహించారు. పాలంగి పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో తహశీల్దార్ పిఎన్‌డి.ప్రసాద్, ఎంపిడిఒ వివివిఎస్.రామారావు తదితరులు పాల్గొన్నారు. ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ బొక్కా శ్రీనివాస్, ఇఒపిఆర్‌డి ఆంజనేయశర్మ, ఇతర అధికారులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

తాళ్లపూడి : టంగుటూరి ప్రకాశం పంతులు జీవితాన్ని ధైర్యాన్ని నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని పలువురు సూచించారు. పైడిమెట్ట ఎంపిబిపి పాఠశాల, తాళ్లపూడిలోని శ్రీ విజేత హై స్కూల్లో శనివారం టంగుటూరి జయంతిని నిర్వహించారు. హెచ్ఎంలు దున్నా దుర్గారావు, డాక్టర్ జొన్నకోటి ప్రమోద్ కుమార్ టంగుటూరి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



పాలంగిలో నివాలులర్పిన్న తహశీల్దార్ ప్రసాద, ఎంపిడిఒ తదితరులు

టంగుటూరి జీవిత చరిత్రను వివరంచారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చాగల్లు : స్థానిక తహశీల్దార్ టంగుటూరి ప్రకాశం జయంతిని నిర్వహించారు. తహశీల్దార్ ఎం.మెరికమ్మ టంగుటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంటో డిప్యూటీ తహశీల్దార్, ఆర్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పడిపోయినది

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం, పి.గన్నవరం, చుట్టుగుళ్లవారిపేట, డోర్.నెం.4-112/1 లో నివాసముంటున్నాను. **ది.16-08-2025** తేదీన పాస్‌పోర్ట్ నెంబరు **H3981446** ను జిరాక్స్ తీయించుకొనేందుకు ఇంటి వద్ద నుండి నుండి సెంటర్ జిరాక్స్ షాపుకు వెళుతుండగా మార్గమధ్యంలో పడిపోయినది.దయచేసి నా పాస్‌పోర్ట్ దొరికినవారు ఈ క్రింది అడ్రస్సు కు పంపకోరుచున్నాను.

చుట్టుగుళ్ళ వెంకట రమణ
తండ్రి. నాగేశ్వరరావు, డోర్ నెం.4-112/1,
చుట్టుగుళ్ళ వారిపేట, పి.గన్నవరం
పి.గన్నవరం మండలం, సెల్ : 9110555817

కైవల్యరెడ్డికి మంత్రి దుర్గేష్ అభినందన

ప్రజాశక్తి - నిడదవోలు

ఇంటర్నేషనల్ ఎయిర్ అండ్ స్పేస్ ప్రోగ్రామ్‌కు ఎంపికన విద్యార్థిని కుంచాల కైవల్యరెడ్డిని మంత్రి కందుల దుర్గేష్ అభినందించారు. నిడదవోలులోని క్యాంపు కార్యాలయంలో కైవల్యరెడ్డి మంత్రిని కలిశారు. సాధించిన విజయాలను, వచ్చిన రివార్డులు, అవార్డులను మంత్రి పరిశీలించారు. చిన్న వయస్సులోనే ప్రతిభ చాటుకొని పదుల సంఖ్యలో రికార్డులు సాధించడం ఆనందంగా ఉందన్నారు. వ్యోమగామి కావాలన్న చిన్నారి కల నెరవేరాలని మంత్రి దుర్గేష్ ఆకాంక్షించారు.

వికాస్ కళాశాలలో అతిథి ఉపన్యాసం

నిడదవోలు రూరల్ : జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకుని సమిశ్రగూడెం వికాస్ డిగ్రీ కళాశాలలో కుంచాల కైవల్యరెడ్డి శనివారం అతిథి ఉపన్యాసం ఇచ్చారు.



కైవల్యరెడ్డిని అభినందిస్తున్న మంత్రి దుర్గేష్

ఇస్రో ఆవిర్భావం, సాధించిన విజయాలు, అంతరిక్ష రంగంలో మన దేశం ప్రపంచానికి ఆదర్శంగా ఎలా నిలిచిందో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఎం.నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **BOMMIDI JYOTHI**, W/o. Bommidi Veerababu, R/o. D.No.24-8-135/8, Venkateswara Colony, Patha Bus Stand, Kakinada (Urban), Kakinada District, Andhra Pradesh State - 533 001. I have changed my daughter's name **BOMMIDI CHINNI** (old Name) to **BOMMIDI DEVI** (new Name). Henceforth be known/called as **BOMMIDI DEVI**. This is kind information to all concerned.

మహారాజశ్రీ కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో
I.A.449/2023,O.S.No.6/2019

Between:-
1. తోట అమూల్య
2. తోట వెంకట సత్యనారాయణ

Being Minor rep by their next friend/gardian Mother Smt.తోటపోషిలక్ష్మి ...పిటిషినర్లు/వాదులు

And

1. తోట వెంకటేశ్వరరావు మరియు వగైరాలు ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు

R7. మంగగోపి తిరుమలరావు, తండ్రి. వెంకటేశ్వరరావు, పురుషుడు, 34సం॥లు, R/o.ఆత్రేయపురం మండలం, ఉప్పలపాడు, కొత్తపేటJCJC లిమిట్స్

R8. శ్రీమతి ముత్యాల కమల కుమారి లక్ష్మి, W/o.సూర్యనారాయణ మూర్తి, స్త్రీ,హిందూ , 54సం॥లు,ప్రొప్రైటర్స్,R/o.9-3-417, కొలగానహల్లి విలేజ్, బొమ్మనహల్లి మండల్, అనంతపూర్ జిల్లా.

...రెస్పాండెంట్లు/Proposed Parties

ప్రకటన

పై నెంబరు దావా నందు, పిటిషనరు/వాది దాఖలు చేసిన I.A.449/2023 in O.S.6/2019 నందు Respondents/ProposedParties అయన **R7toR12** మిమ్మలను దావానందు **D7 to D12** ప్రతివాదులుగా చేర్పించమని దాఖలు చేసిన I.A.449/2023 పై పిటిషనుపై R7,R8 అయిన మీకు ఎన్నిమార్లు రిజిస్టర్డ్ పోస్టు ద్వారాను కోర్టు వారి ద్వారాను నోటీసులు పంపించినప్పటికి మీరు వాటిని అందుకొనకుండా ఉద్దేశపూర్వకముగా రిటన్ చేయుచున్నందున శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం ఈ ప్రకటన ద్వారాను మీకు నోటీసు అమలు పరచడమైనది. సదరు పిటిషను పై మీ యొక్క హాజరు నిమిత్తం **ది.01-09-2025** వాయిదా అయివున్నది సదరు వాయిదాకు మీరు ఉదయం **గం.10.30ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా న్యాయవాది గారి ద్వారాను గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచు కొనవలెను. లేనియెడల పిటిషను మీ పరోక్షమున తీర్మానించబడును.

N.V.SUBBARAO
Advocate
Kovvur
Kovvur
11-08-25 Cell.9440330449

ఒరిజినల్ దస్తావేజు పోయినది

బడిపాటి వీర వెంకట సత్యనారాయణ S/o. నరసింహమూర్తి డోర్.నెం.1-29 కనుపూరు కోరుకొండ తూ॥గో॥జిల్లాలో ప్రస్తుతం రాజమండ్రి లో నివసిస్తున్న నా యొక్క ఒరిజినల్ దస్తావేజు **నెం.803/1994 ది.06-06-1994 సర్వే నెం.308-1** పెద్దాపురం సబ్‌రిజిస్టర్ ఆఫీసులో రిజిస్టర్ కాబడిన దస్తావేజు **ది.12-08-2025వ** తేదీన నేను కవరులో పెట్టుకొని నా బైకు వెనుక హుక్కకి తగిలించుకొని తూ॥గో॥జిల్లా యల్లమిల్లి నుండి గండేపల్లి రోడ్డు మార్గమధ్యలో పడిపోయినది ఎవరికైన దొరికిన యెడల ఈక్రింది సెల్ నెంబరుకి తెలియపర్చ వలసిందిగా కోరుచున్నాను.

బడిపాటి వీర వెంకట సత్యనారాయణ
సెల్. 8341843198

న్యాయవాదులతో న్యాయమూర్తి సమావేశం

ప్రజాశక్తి - కొవ్వూరు

జిల్లా న్యాయాధికార సంస్థల ఆదేశాల మేరకు కొవ్వూరు కోర్ట్ హాల్లో శనివారం చైర్మన్ 9వ అదనపు జిల్లా న్యాయమర్తి ఎం.అనురాధ మధ్య వర్తిత్వం వహించే న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. కొవ్వూరు కోర్ట్ ప్రాగణంలో 90రోజులు పాటు మధ్యవర్తిత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. జులై 10వ తేదీ నుంచి ప్రారంభమైందన్నారు. సెప్టెంబర్ చివరి వరుకు మధ్యవర్తిత్వం నిర్వహిస్తునట్లు ఆమె తెలిపారు. శాంతి యుత జీవనానికి మధ్య వర్తిత్వం సులువైన మార్గం అని అన్నారు. కక్షి దారుల మధ్య మనస్పర్థలు లేకుండా సత్వర న్యాయం కోసం మధ్య వర్తిత్వం ద్వారా సమన్యాయం జరుగుతుందని తెలిపారు. దీర్ఘ కాలిక కేసుల పరిష్కరనికి రాజీయే రాజమార్గం అని అన్నారు. కోర్టులో ఏళ్ల తరబడి కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. కక్షి దారులు మధ్య వర్తిత్వం ద్వారా రాజీ పడితే విలువైన సమయన్ని డబ్బును ఆదా చేసుకొని ప్రశాంతమైన జీవితాన్ని గడపొచ్చని తెలిపారు. కేసుల రాజీకి ప్రత్యేకంగా శిక్షణ పొందిన న్యాయవాదులను నియమించినట్టు తెలిపారు .వారి సేవలను వినియోగించు కోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. మీడియేషన్ ఓపి కేసులలో 30 జంటలకు మీడియేషన్ జరుపగా ఒక ఒపి కేసులో ఒక జంట కలిసిందని తెలిపారు. ఈ కార్య క్రమం లో సీనియర్ సివిల్ జడ్జి జివిఎల్.సరస్వతి .మీడియేటర్లు పాల్గొన్నారు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు రాజమహేంద్రవరం
I.P.No.11/2025

Between:-
Kapavarapu veerababu, S/o. Krishna, Hindu, aged 36 yeasrs, resident of D.No.16-51, Veeralankapalli Village, Gokavaram Mandal, East Godavari District. ...Petitioner

And

1) shaik Nagoor, S/o. not known aged 50years, resident of Near Current Office, Gokavaram Village, Gokavaram Mandal, E.G.Dt.
2) Pasupuleti Bhudevi, W/o. Suresh, aged 45 years, resident of Opp Cinema Theatre, Korukonda Village, Korukonda Mandal, E.G.Dt.
3) Kommu sai, S/o. not known, aged 47 years, resident of Opp Registrar Office, Korukonda Village, Korukonda Mandal, E.G.Dt.
4) Mechanic Ram Rao, S/o. Not known, aged 40 years, resident of Old Bus Stand, Gokavaram Village, Gokavaram Mandal E.G.Dt.
5) Gade Babji, S/o. Not known, aged 43 years, Burugupudi, Karlampeta, Jaggampeta, Kakinada District.
6) Kandula Ramana Arjee, S/o. not known, aged 35 years, Near Patha Bus Stand, Krishna Shop, Gokavaram Village, Gokavaram Mandal, E.G.Dt.
7) Gedela Srinu, S/o. not known, aged 46 years, resident of Near Bhanu Gudi Junction, Kakinada District.

...Respondents

పై గ్రంథములో పిటీషనరు / డెటరు తనకు గల అప్పులు చెల్లించు శక్తి లేదని ఇన్సాల్వెంటుగా / దివాళాదారుగా డిక్లేరు చేయమని కోరుచూ పై పిటీషను దాఖలు చేసియున్నారు. కావున పైన తెలిపిన రెస్పాండెంట్లుకు గాని, ఎవరికైనా పై గ్రంథములో ఏమైన అభ్యంతరములు ఉన్న ఎడల **ది.01-09-2025** తేదీన పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని ఉదయం **గం॥ 10.30ని॥లకు** హాజరై వారికి గల అభ్యంతరములు పై కోర్టు వారి ఎదుట మనవి చేసుకోవలెను. కావున ఎల్లరుకు తెలియపర్చడమైనది.

దాసరి అమ్ములు
రాజమండ్రి అడ్వకేటు
23-08-2025 రాజమండ్రి

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.P.9/2025

Between:-
1. Nukala Venkata Surya Raja Ram
2. Nukala Venkata Lakshmi Devi

...Petitioners

And

1. Nimmakayala Trimurthulu
2. Cheekatla Kishore
3. Medicharla Sairam
4. Appari Mutyala rao
5. Srungarapu Ramakrishna
6. Yarramilli Suryanarayana
7. Manga Satyadurga Andraja
8. Yalla Pavani
9. Kona Suribabu
10. Vempalli Anitha Raj ...Respondents

యీ నెంబరు I.P లో పై పిటీషనర్సను ఇన్‌స్వెల్వెంట్‌గా డిక్లేర్ చేయించమని కోరుచు IP దాఖలు చేయగా శ్రీ కోర్టువారు General Notice పై రెస్పాండెంట్లుకు **26-08-2025**కి వాయిదా వేసినారు. సదరు వాయిదా తేదిన ఎవరికైన ఆక్షేపణలు ఉన్నచో శ్రీ పై కోర్టు వారి ఎదుట ఉదయం **10.30గం॥లకు** హాజరయి ఏమయిన ఆక్షేపణలు ఉన్నచో తెలుపుకోవలెను.

వాయిదా తేదీ.26-08-2025

చింతపల్లి అజయ్‌కుమార్
అడ్వకేట్, విద్యుత్‌నగర్
అమలాపురం అమలాపురం
23-08-2025 సెల్.984986499



నగదు బహుమతిని అందుకుంటున్న విద్యార్థులు

ప్రతిభ చాటిన డిగ్రీ కళాశాల విద్యార్థులు

ప్రజాశక్తి-జగ్గంపేట

ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జరిగిన నేషనల్ వర్క్ షాప్‌లో గ్రీస్ స్టార్టప్ అనే అంశంపై పోస్టర్ ప్రెజెంటేషన్‌లో జగ్గంపేట డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. అనేక మంది విద్యార్థులతో పాటు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రదర్శన ఇచ్చారు. ఈ ప్రదర్శనలో ద్వితీయ బహుమతి రూ.3 వేలు కైవసం చేసుకుని తమ విద్యార్థులు ప్రతిభను చాటినట్లు ప్రిన్సిపల్ చెన్నారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సిహెచ్.బాలరాజు ఐక్యూఎసి కో ఆర్డినేటర్ పివివి.సత్యనారాయణ, తెలుగు ఆధ్యాపకులు, డి.సత్యలత, తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - అమలాపురం

అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి.బేబీరాణి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో యూనియన్ జిల్లా కమిటీ సమావేశం బి.వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలోని అన్ని సెక్టార్లు కమిటీలు వేయాలని, ప్రాజెక్ట్ మహాసభలు తక్షణమే జరపాలని, సెప్టెంబర్ 10వ తేదీ నాటికి ప్రాజెక్ట్ మహాసభలో పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. సభ్యత్వం, కార్మికలోకం ప్రతి సెంటర్‌కి వెళ్ళేటట్టుగా బాధ్యత తీసుకోవాలని, థ్రిఫ్ట్ సొసైటీలో సభ్యులుగా అందర్నీ చేర్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం యాప్‌లో ఆన్‌లైన్ వరకు తగ్గించాలని, మొబైల్ ఫోను ట్యాబ్‌లో ఇవ్వాలని సంఘం నిర్ణయించినట్లు తెలిపారు.

ఇన్‌ఛార్జిని ప్రకటించాలని టిడిపి నేతల నిరసన

ప్రజాశక్తి -కరప

టిడిపి కాకినాడ రూరల్ ఇన్‌ఛార్జిని అధిష్ఠానం వెంటనే ప్రకటించాలని పలువురు టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. కరప మండలం వేళంగి గ్రామం చంద్రు వెంకన్న చౌదరి ఇంటి వద్ద పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఇన్‌ఛార్జిని ప్రకటించే వరకూ పార్టీ చేపట్టే ఎటువంటి కార్యక్రమాలకూ హాజరు కారాదని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో కోటగిరి మహేంద్ర, కాకర్ల బుచ్చిబాబు చౌదరి, చీపురుపల్లి జయేంద్ర బాబు, గండి వెంకటేశ్వరరావు, మద్దూరి స్వామి, చాట్రా ఇమ్మానియేల్, యనమదల దొరబాబు, తాతపూడి అప్పారావు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

మేము తెలియజేయునది ఏమనగా, **SRM Golden City Layout** నందు Plot No. 29, R.S. No. 89, Bommuru Purchase చేయుటకు Party Loan నిమిత్తం Canara Bank ని Approve అయినారు. సదరు Layout కు సంబంధించిన డాక్యుమెంట్స్ అన్నీ పరిశీలించగా Link Document గా Un-Regestered will involve అయి ఉన్నది. సదరు Will date **10-04-1987** సదరు will ను execute చేసినవారు **కొయ్యలమూడి బ్రహ్మన్న** సదరు కొయ్యలమూడి బ్రహ్మన్న Un-Registered will ద్వారా తన మనమడికి **చుంద్రు బ్రహ్మానందం** కి Ac. 2-45 cents చెంద చేసినాడు. సదరు will పై ఎవరికైనా ఎటువంటి ఆక్షేపణలు / అభ్యంతరములు ఉన్న యెడల 3 రోజులలో మాకు లిఖిత పూర్వకంగా తెలియజేయవలసిందిగా కోరుచున్నాము.

KOYYA KRISHNA MOHAN
Advocate & Notary Pub.,
Flat No.14, Raja Apartment
Gandhipuram-1,
రాజమండ్రి Rajahmundry
23-8-2025 Cell: 9397904937

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, RAMACHANDRAPURAM
O.S.No.36 / 2023

Between:
Karri Mohan Satish Reddy ...Plaintiff
and
Mallidi Soudamani & another ...Defendants

To: Defendants:

D1: Mallidi Soudamani, W/o. Suryanarayana Reddy, R/o. Flat No.S-3, 2nd Floor, Sri Lakshmi Ganesh Plaza, Beside Union Bank of India, Anaparthi - 533 342.

D2: Mallidi Harshavardhan Reddy, S/o. Suryanarayana Reddy, R/o. Flat No.S-3, 2nd Floor, Sri Lakshmi Ganesh Plaza, Beside Union Bank of India, Anaparthi - 533 342.

పై నెంబరు దావాలో 1 మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు ద్వారా మరియు పోస్టల్ ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపించినను తీసుకొనక ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు మీ హాజరు నిమిత్తం **10-09-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై శ్రీ కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

చిన్నం సాయిబాబారెడ్డి
నల్లమిల్లి వెంకట ప్రసాద్‌రెడ్డి
న్యాయవాదులు, డో.నెం.3-16సి-6, శాంతినగర్
కాకినాడ, సెల్: 944078894

మహారాజశ్రీ 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
E.P. No. 578/2024 in **A.C. No. 399/2020**

Between:
M/s. Shriram Finance Ltd. (Formerly known as Shriram Transport Finance Company Ltd) Rajahmundry Branch, rep. by its Assistant Credit Manager & GPA Holder Kukkala Veera Satyanarayana
...Decree Holder

AND

B.Venkata Ramakrishna & Others
...Judgement Debtors

Jdr-1: Bayipati Venkata Ramakrishna, S/o. Atchyuta Ramayya, Hindu, aged about 48 years, Business, resident of D.No. 5-168, Gowthami School St., Raghudevapuram, Seethanagaram, E.G.Dist.,

పై నెంబరు దావాలో 1వ జెడిఆర్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 25-8-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

పురంశెట్టి సత్యరమేష్
కె.వెంకటలక్ష్మి
రాజమండ్రి
18-8-2025 అడ్వకేట్స్, రాజమండ్రి

మహారాజశ్రీ అమలాపురం సివిలు జడ్జి(సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.No.7/2023 , O.S.No.89/2017

Between:-
దడాల చంటిబాబు, 49సం॥లు, S/o. ప్రకాశరావు, రామారావు పేట, H/o. కొమరగిరి, ఐ.పోలవరం మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ...పిటిషనరు / DHR

And

1. దాసరి మణి, 55సం॥లు, W/o.Late.జాన్ ప్రసాద్, D.No.3-01, కొమరగిరి, రామారావు పేట, H/o. కొమరగిరి, ఐ.పోలవరం మండలం
2. వాకపల్లి ప్రశాంతి, 30సం॥లు, W/o.సువర్ణ రాజు, రామారావు పేట, H/o. కొమరగిరి, ఐ.పోలవరం మండలం.
3. దాసరి మణిరత్నం, 25సం॥లు, రామారావు పేట, H/o. కొమరగిరి, ఐ.పోలవరం మండలం.
4. దాసరి జ్యోతి, 24 సం॥లు, D/o.జాన్ ప్రసాద్, రామారావు పేట, H/o. కొమరగిరి, ఐ.పోలవరం మండలం, డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా. ...రెస్పాండెంట్లు / JDRS

వేలం ప్రకటన

డిక్రీ బాకీ వసూలు నిమిత్తం పైన తెల్పిన రెస్పాండెంట్లు / JDRS ల సంపూర్ణ స్వాదీన హక్కు భుక్తములలో వున్నటువంటి E.P. షెడ్యూలు స్థిరాస్తి **ది.08-09-2025** సం॥రం తేదీని ఉదయం **10.30ని॥ల** నుండి పైన తెల్పిన వారి కోర్టులో వేలం వేయబడును. వేలం పాట పాడుకొను పాటదారులు వేలం పాటలో పాల్గొన దలచిన వారు DHR అడ్వకేటు వారిని గాని, కోర్టు అమీనా వార్ని గాని సంప్రదించి పాట షరతులు తెలుసుకోవలెను.

షెడ్యూలు

డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా (పూర్వపు తూర్పుగోదావరి జిల్లా) ఐ.పోలవరం సబ్ రిజిస్ట్రారు పరిది ఐ.పోలవరం మండలం, కొమరగిరి గ్రామం తాలూకు జిరాయితీ పల్లం.

ఐటమ్ 1. రి.స.నెం.219/2రు పూరా య.4-83ట్లు లోని పంటభూమి య.3-30 ట్లులో 0-15ట్లు కు హద్దులు.
తూర్పు : ప్రతివాదుల తాలూకు భూమి
దక్షిణం : దడాల ప్రకాశరావు గారి భూమి
పడమర : ప్రతివాదుల తాలూకు భూమి
ఉత్తరం : ప్రతివాదుల తాలూకు భూమి

ఐటమ్ 2. రి.స.నెం.219/2 రు పూరా య.4.83 సెంట్లు లోని పంటభూమిలో 3.30ట్లు లో య.0-19ట్లు కు హద్దులు.
తూర్పు : పెట్టా సత్యగౌరి తాలూకు భూమి
దక్షిణం : గుత్తుల అర్జునరావు భూమి
పడమర : దడాల ప్రకాశరావు
ఉత్తరం : పెట్టా సత్యగౌరి గారి తాలూకు భూమి

ఐటమ్ 3. రి.స.నెం.222/2A లో య.0-15ట్లు పల్లం భూమికి హద్దులు
తూర్పు : దాసరి శాంతారావు గారి భూమి
దక్షిణం : దడాల చంటిబాబు గారి భూమి
పడమర : కంచే చంటి బాబు గారి భూమి
ఉత్తరం : ప్రతివాదుల తాలూకు భూమి

ఐటమ్ 4. రి.స.నెం.215/2 రు పూరా య 0-25ట్లు లో తూర్పు వైపు య.0-15ట్లు కు హద్దులు.
తూర్పు : దాసరి దెద్దమ్మ గారి భూమి
దక్షిణం : ఐటమ్ 3
పడమర : దడాల ప్రకాశరావు గారి భూమి
ఉత్తరం : కుంచే వెంకట్రావు గారి భూమి

టోటల్ య.0-64ట్లు భూమిన్నీ అందలి నానా ఫలావృక్షములు సహా అందలి యీజిమెంటు హక్కులు సహా

Item No. 1 to 4 నకు
DHR విలువ రూ.5,00,000/-
Item No. 1 to 4 నిమిత్తం జప్తు సమయాన అమీన విలువ రూ. 16,00,000/-
టిస్టే సమయాన అమీన విలువ రు.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

నల్లా రవి ప్రసాద్
అడ్వకేట్
అమలాపురం
ది.21-08-2025 అమలాపురం, సెల్.9866478976